బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, డిసెంబర్ 27 : మండలంలోని కరివెన మాజీ సర్పంచు, బీఆర్‌ఎస్ నాయకుడు దేవుజానాయక్ అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం రాత్రి దవాఖానకు వెళ్లి దేవుజానాయక్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే మూసాపేట మండలంలోని నిజాలాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బాలచందర్ మనుమడు చికిత్స పొందుతుండగా, ఆల పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు యాదిరెడ్డి, శ్రీనునాయక్, మన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Md. Rafeeq S/o Md. Moulali, aged 34 years,Occ: Business, R/o H.No.2-64, Yeklaspur Village, Narva Mandal, Narayanapet Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residential house plot no.47, total extent 150 Sq.Yards, in Sy.no. 36, Chaitanyapuri Colony -II, situated within the limits of Chandapur Village, Makthal Mandal, Narayanapet Dist. **bounded by: East:** 20 ft road, **West:** plot no.. 36/A, **North :** plot no.46. **South:** Chaitanyapuri colony.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, K. Madhusudhana Chary S/o Kammari Eshwaraiah, aged: 35 years,Occ: Pvt. Employee, R/o H.No.2-93, Kammari Veedhi, Bijjaram Village Maldakal Mandal,Jogulamba Gadwal Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All the the part & parcel residential house plot no. 21, total extent 133.33 Sq.Yards, in Sy.no. 756 & 757 situated within the limits of Dokur Village, Devarkadra Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** Plot no.22, **West:** Plot no. 8, **North :** 25 ft road. **South:** Plot no.6 & 23.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. T.Nandhini D/o T.Krishnaiah,aged 31 years, Occ: house hold , R/o H.No.5-13-37/3, Veerabhadra Colony,Veerannapet, Mahabubnagar Dist., **Applicant / Borrower, Co-applicate/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residential house no.2-45/A, total extent 130.27 Sq.Yards, over plot no.7 in Sy.no.17, block no.2, situated within the limits of Midjil and Mandal, Mahabubnagar. Dist. **bounded by: East:** Plot No. 7/1, **West:** 18 ft road, **North:** Plot No. 6, **South:** 10 ft road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Maisagalla Chennaiah S/o Maisagalla Pedda Hanmaiah, aged 33 years,Occ: Agriculture, R/o H.No. 3-59/2, Vennached Village, Gandeed Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower, Co-applicate/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residential plot no.17, total extent 168.45 Sq.Yards, in Sy.No. 1797/A/1/4, 1797/A/2/4 situated within the limits of Kosgi Village & Mandal, Narayanpet. Dist. **bounded by: East:** 25ft road, **West:** Plot No.18, **North :** Plot No.43. **South:** 30 ft road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. Bestha Laxmi W/o Bestha Bhagavanthu, aged 32 years, Occ: House hold, R/o H.No. 2-2, Shaikpally Village, Mohammadabad Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of non agriculture land in Sy.No. 404/A/4/2/1/1/1, 404/A/4/2/1/2/1 total extent of 150 Sq. Yards, situated within the limits of Mohammadabad Village, and Mandal, Mahabubnagar. Dist. **bounded by: East:** 20 ft Road, **West:** non agriculture land of Jogu Sujatha, **North:**15ft road, **South:** non agriculture land of Dol Bheemaiah.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, D.Venu S/o D.Kondaiah, aged 36 years, Occ: Business, R/o H.No.6-6, B.N Reddy Colony, Mahabubnagar Dist.,**Applicant / Borrower, Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residential house plot no.462, total extent 150 Sq.Yards, in Sy.No.254/A, 253/E, 254/E, 254/EE, 254/E/AA, 253/A, 249/A, 253/A, situated within the limits of Thatikonda Village, Bhoothpur Mandal, Mahabubnagar. Dist. **bounded by: East:** plot no. 466, **West:** 25ft road, **North:** plot no. 463 and 464, **South:** plot no.461.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

PUBLIC NOTICE
The General public is here by informing that Sri V Raju S/o V Govindu R/o H.No16-6-135 Chirmal Kucha Thanda , Chinna Dharpally village , Mahabubnagar Mandal and Dist approached my client Indusland Bank Ltd Mahabubnagar Branch with a request to advance Housing loan by mortgaging the property described below Description and location of the property. All that the part and parcel of the H.No16-6-135 Ext 95.98 Sq Yards equal to 80.24 Sq Meters with RCC Slab 284.65 Sq ft andAC Sheet roof plinth 130.33 Sq Ft , situated at Chirmal Kucha Thanda, Koilkonda Road Chinna Dharpally village, Mahabubnagar Mandal and Dist. **Boundaries : East:** 10 Ft Road **West :** Road, **North:** Hose of Ravi, **South :** House of Vali Bai. That on behalf of my client I here by caution the general public , if any person /Institution is having any objections ,claims , interest for the above said property , intended person may contact the under signed with relevant documentary proof substantiating his/her/ their objections , claims and disputes etc, With in 5 days from the date of this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claim or objections in respect of above said property and there after no claims or objections will be entertained.
LAKSHMI KANTHA RAO, Advocate
H.No. 1-4-143, New Town, Mahabubnagar, Cell No. 9963496602

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, B. Anjamma W/o B.Raju, aged: 47years, Occ: Agriculture, R/o H.No.4-65, Gollabandathada, Bandameedipally, Mahabubnagar Dist., **Applicant/ Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Schedule -1 - : All that the part & parcel residential house plot no.22, total extent 105 Sq. Yards, in Sy.No. 835/A, 836,835/A, 836/A, Ward No.15, block no. 4 situated within the limits of Mahabubnagar Town & Dist. **bounded by: East:** plot no.9, **West:** 20 ft road , **North :** plot no.23. **South:** plot no.21.
Schedule - 2 : All that the part & parcel residential house plot no.23, total extent 105 Sq.Yards, in Sy.no.835/A, 836,835/A, 836/A, ward no. 15, block no. 4 situated within the limits of Mahabubnagar Town & Dist. **bounded by: East:** plot no.8, **West:** 20 ft road , **North :** plot no.24. **South:** plot no.22.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉద్యోగ భద్రత కల్పించాలి

సమ్మెలో మాట్లాడుతున్న ప్రశాంత్

నారాయణపేట టౌన్, డిసెంబర్ 27 : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపడుతున్న సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరానికి ఏఐపీకేఎంఎస్, తపస్, తెలంగాణ ప్రాంత టీచర్స్ ఫెడరేషన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల మాదిరిగా కేజీబీవీలు నడుపబడుతున్నప్పటికీ కేజీబీవీల్లో సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. అంతకుముందు దీక్ష శిబిరంలో ఉద్యోగులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌరమ్మ, శాలిని, విజయ, లక్ష్మణ్, నరేశ్, మధు, అనిత పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27 : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరుకున్నది. మహబూబ్‌నగర్ ధర్నా చౌక్‌లో ఎస్ఎస్ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసులు, యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజామైనొద్దీన్, కోశాధికారి ఎండీ ఇక్రమ్, నాయకులు పాల్గొన్నారు.

సెలవురోజున పాఠశాల నిర్వహణ

- ఎంఎస్ఎఫ్ నాయకుల ఆందోళన

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 27 : దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణించిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవుదినంగా ప్రకటించింది. జిల్లా కేంద్రంలోని తెలంగాణ కూడలి సమీపంలో ఉన్న తక్షశిల ఉన్నత పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా శుక్రవారం తరగతులు నిర్వహించడంతో ఎంఎస్ఎఫ్ నాయకులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందెకార్తీక్ మాట్లాడుతూ తక్షశిల పాఠశాల అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు అనుమతులు ఒకచోట ఉండగా.. మరో చోట సైతం తరగతులు నిర్వహిస్తుండటం మరీ విడ్డూరంగా ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు కొనసాగిస్తున్నారని డీఈవోకు ఫోన్‌లో సమాచారమిచ్చినా స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ, పీయూ జేఏసీ నాయకులు రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

దివ్యాంగులకు ఇంటి వద్దే పింఛన్ పంపిణీ చేయాలి

ధన్వాడ, డిసెంబర్ 27 : దివ్యాంగులకు ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని దివ్యాంగుల సంఘం నాయకులు లక్ష్మయ్య, శ్రీకాంత్, వెంకట్రాములు, అంజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bathula Venkatesh S/o Kistappa, aged 40 years,Occ: Business, R/o H.No.2-58, Bandrapally Village, Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower, / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel residential house plot part of open plot total extent 120 Sq.Yards, in Sy.no. 239/A situated within the limits of Bandrapally Village Shivar of Chinna Chinthakunta Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** plot of G. Shivaramulu Goud, **West:** Lalkota road, **North :** road leading from Raichur to Mahabubnagar, **South:** plot of B.Venkatesh.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Tankara Village కి చెందిన Kamaram Thirupathamma W/o Kamaram Balaiah, aged 40 years, Occ: House hold, R/o H.No.3-5, Tankara Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Kamaram Balaiah S/o Kamaram Buchanna, aged 54 years, Occ: Business, R/o H.No.3-5, Tankara Village, Hanwada Mandal, Mahabubnagar Dist., **Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (4) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
Schedule - A : All the the part & parcel of non agriculture land admeasuring Ac.0-0280 gts,. (2 in Sy.No. 364/2E situated within the limits of Tankara Village, Hanwada Mandal, Mahabubnagar. **East:** Land of Kamaram Srinu, **West:** Land of Kamaram Venkataiah, **North:** Land of Minde Sayanna, **South:** Land of Gandham Chennamma.
Schedule - B : All the the part & parcel of non agriculture land admeasuring Ac.0-0910 gts,.in Sy.No. 364/2E situated within the limits if Tankara Village, Hanwada Mandal, Mahabubnagar. **East:** Land of Kamaram Srinu, **West:** Land of Kamaram Venkataiah,, **North:** Land of Minde Sayanna, **South:** Land of Gandham Chennamma.
Total extent Ac 0-1190 gts.,(1397.37 Sq.Yards or 1168.34 gts)
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

మక్తల్ : నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు, వివిధ సంఘాల నాయకులు

నారాయణపేట : మాట్లాడుతున్న నర్సింహులు

సమస్యలు పరిష్కరించకపోతే..
నిరవధిక సమ్మె

దామరగిద్ద : రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడుతామని తెలంగాణ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ టౌన్‌హాల్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కురుమూర్తి, సాంబశివుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికుల బీమాను రూ.10లక్షలకు పెంచి, రిటైర్మెంట్ బెనిపిట్స్‌తోపాటు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, బాలు, వెంకటేశ్‌గౌడ్, కురుమన్న, నారాయణ, మైబు, చంద్రమ్మ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

నారాయణపేట, డిసెంబర్ 27 : చెత్తా చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి పల్లెలను శుభ్రం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సింహులు అన్నారు. సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట టోకెన్ సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో రూ.16,500లు చెల్లిస్తుంటే గ్రామాల్లో రూ.9,500 మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. పంచాయతీ కార్మికులకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ప్రతినెలా చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, రాజు, కృష్ణయ్య, వెంకటేశ్, బాలకృష్ణ, రా ములు, నారాయణ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

మక్తల్, డిసెంబర్ 27 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ధర్నాకు దిగారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ప్రజా సంఘాల నాయకులు కిరణ్, నరసింహ మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు వెంకటయ్య, చంద్రప్ప, నర్సింహులు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట టోకెన్ సమ్మె నిర్వహించారు. సమ్మెలో భాగంగా అంబాభవాని ఆలయం నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్యగౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జోషి, నర్సింహ, రామకృష్ణ, తాయప్ప, చంద్రప్ప, వెంకటప్ప, శివానంద్, ఎల్లప్ప, బాలప్ప పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలం కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ప్రతి నెలా కార్మికులకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, బాల్‌రాం, కృష్ణయ్య, ఇమ్రాన్, భాను, నాగప్ప, ఎర్రప్ప, రవికుమార్, లక్ష్మణ్, వెంకటేశ్వరి, రాజునాయక్ పాల్గొన్నారు.

ధన్వాడలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 27 : మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం అందించేందుకు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్స్ (ఎ,బీ,సీ), ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ప్రీమెట్రిక్, ఎస్సీ బాలుర ఆనంద నిలయం, ఎస్సీ బాయ్స్ హాస్టల్(ఏ), ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలోని ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్(బి), బీసీ గర్ల్స్ హాస్టల్ ప్రిమెట్రిక్, బీసీ కళాశాల గర్ల్స్ హాస్టల్స్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహాల్లో చదివే విద్యార్థులు తప్పకుండా వార్తాపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని, జనరల్ నాలెడ్జ్ ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అన్నారు. కార్యక్రమాల్లో వసతి గృహ అధికారులు కృష్ణమోహన్, స్వప్నప్రియ, మాధవి, మధులత, స్వప్నరాణి, బందెమ్మ, శివకుమార్, తిరుపతయ్య, పుష్పవేణి పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలి

జడ్చర్ల, డిసెంబర్ 27 : డిసెంబర్ 31వ తేదీన రాత్రి 12 గంటలు దాటిన అనంతరం రోడ్డుపై అల్లర్లు చేసినా, ర్యాలీలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పోలీసులకు సూచించారు. శుక్రవారం రంగారెడ్డిగూడలోని తన నివాసంలో ఆయన జడ్చర్ల పట్టణ, నియోజకవర్గ పోలీసులకు పలు సూచనలు చేశారు. జనవరి ఒకటో తేదీన రాత్రి 12 గంటలు దాటిన అనంతరం రోడ్లపై ప్రత్యేకంగా డ్రంక్‌అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గతంలో జరిగిన పలు ప్రమాద ఘటనలను ఆయన గుర్తు చేశారు. డీజేలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో సీఐలు ఆదిరెడ్డి, నాగార్జునగౌడ్, ఎస్సైలు చంద్రమోహన్, తిరుపాజీ, రవి, శివనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజలకు భద్రత, భరోసా కల్పించాలి

వివరాలు అడిగి తెలుసుకుంటున్న నారాయణపేట డీఎస్పీ లింగయ్య

మక్తల్, డిసెంబర్ 27 : ప్రజలకు భరోసా, భద్రత కల్పించడమే మన కర్తవ్యమని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మక్తల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పోలీసులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలన్నారు. బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచొద్దని, తగిన పరిష్కార మార్గం చూపించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..

నారాయణపేట, డిసెంబర్ 27 : వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రేవతి, ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలి

రాష్ట్రస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు వెళ్తున్న విద్యార్థులతో డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి

మక్తల్, డిసెంబర్ 27 : రాష్ట్ర సాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటాలని డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం అన్నారు. నారాయణపేట జిల్లా నుంచి 25 మంది క్రీడాకారులు హైదరాబాద్ తరలివెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం మక్తల్ మినీ స్టేడియం గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 20వ తేదీన మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి 25మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారన్నారు. బాలికల విభాగంలో శ్రావణి, మాధురి, నిహారిక, జెస్సికా, చందన, మల్లీశ్వరి, లాస్య, గాయత్రి, మేఘన, దీప్తి, సాక్షిత, నందిని ఉండగా, బాలుర విభాగంలో వినయ్ కుమార్, పరశురాములు, హరికృష్ణ, భరత్ కుమార్, దర్శన్, రోహిత్, అరవింద్, మహ్మద్ పరహాన్, వెంకటేశ్, అనీల్, రమేశ్, వినయ్ ఉన్నారన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తుక్కుగూడలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీనివాసులు

ధన్వాడ, డిసెంబర్ 27 : ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో ని చెన్నై నగరంలోని ఆర్ఎంకే ఇండోర్ స్టేడియంలో నిర్వహించే జాతీయ సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలకు మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి శ్రీనివాసులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. శ్రీనివాస్ ఎంపికపై కోచ్ రామ్మోహన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య, ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.

ఇసుక లారీ పట్టివేత

కృష్ణ, డిసెంబర్ 27 : మండలంలోని గుడెబల్లూర్ నుంచి టైరోడ్ వైపు ఇసుకతో వెళ్తున్న టిప్పర్‌ను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. వాహనాన్ని నిలిపి వివరాలు అడుగగా, ఎలాంటి పత్రాలు లేవ్వకపోవడంతో గుల్బర్గలోని చిత్తాపూర్‌కు చెందిన లారీ డ్రైవర్ భీమన్న, టిప్పర్ యజమాని ఆనంద్‌చౌహాన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రామస్వామి తెలిపారు.

మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం

ఊట్కూర్/, డిసెంబర్ 27 : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి మండల కేంద్రంలో శుక్రవారం అఖిలపక్ష నాయకులు సంతాపం ప్రకటించారు. స్థానిక పంచ్ మసీదు సర్కిల్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, శివరామరాజు, ఖాజామైనొద్దీన్, కుర్షీద్, నసీర్‌ఖాన్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని సేవలు మరువలేం..

మక్తల్, డిసెంబర్ 27 : దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ జాతీయ రహదారిపై మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యిందని గుర్తుచేశారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, డిసెంబర్ 27 : పట్టణంలోని చౌరస్తాలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, డిసెంబర్ 27 : మన్మోహన్‌సింగ్ మృతి బాధాకరమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మూసాపేట, అడ్డాకులలో..

మూసాపేట, డిసెంబర్ 27 : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి మండల కేంద్రంలోని బస్టాండ్‌లో, అడ్డాకుల మండల కేంద్రంలో పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

ఆర్థిక సంస్కర్తకు అశ్రునివాళి

బాలానగర్, డిసెంబర్ 27 : దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మండలంలోని వివిధ పార్టీల నాయకులు అశ్రునివాళి అర్పించారు. శుక్రవారం జాతీయ రహదారిపై పెద్దాయపల్లి కూడలిలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ఊట్కూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 27 : మరికల్, ధన్వాడ మండల కేంద్రాల్లో ఆయా పార్టీల నాయకులు భారత మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, డిసెంబర్ 27: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు.